# అంగరంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం

**పార్టీ జెండాను ఆవిష్కరించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**






దుబ్బాక (వాయిస్ టుడే )ప్రతినిధి డిసెంబర్ 28, సిద్దిపేట జిల్లా తొగుట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని డిసెంబర్ 28 గురువారం రోజున నుంచి ప్రారంభించడం జరిగిందని అన్నారు ప్రజా పాలనను కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు మీ అందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు మాట ఇచ్చినట్టుగానే ప్రమాణ స్వీకారం రోజునే అభయాసం ఆరు గ్యారెంటీ ల పైలు పై తొలి సంతకాన్ని చేసింది మన ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించింది అదే సంకల్పంతో మిగిలిన గ్యారెంటీలను కూడా నెరవేర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమానికి మన ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలియజేసేందుకు గర్విస్తున్నాము చివరి వరుసలో ఉన్న పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందినప్పుడే ఈ రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుంది ప్రజాపాలన ఉద్దేశం నిస్సహాయులకు సాయం చేయటమే స్వయంగా ప్రభుత్వమే ఇవ్వాలా మీ ఊరికి మీ ఇంటికి వచ్చింది, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి ,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుంది ఈ మహత్తర అవకాశాన్ని మీ అందరూ సద్వినియోగం చేసుకుంటారని ప్రజా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ యాజ్యంలో భాగస్వాములు అవుతారని కోరుకుంటున్నాము పార్టీలకు అతీతంగా ప్రజలకు పథకాలు అందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేసి ప్రజల ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ప్రజాపాలన అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమయ్యే విధంగా ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు పరిష్కరించి వెంటనే వారికి కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికి అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి తొవ్వుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్క స్వామి కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, ఎంపిటిసి సుతారి లలిత రమేష్, తాసిల్దార్ శ్రీకాంత్ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ కరీంనగర్ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 28: కరీంనగర్ నుండి బోయిన్పల్లి మీదుగా వేములవాడ కు వెళ్లే బస్సును చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం బోయినపల్లి లో పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు ప్రచారానికి వచ్చిన సందర్భంగా పలువురు తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని తెలపడంతో గెలిచిన వెంటనే బస్సు నడిపిస్తామని చెప్పానని చెప్పిన విధంగానే బస్సును ప్రారంభించినట్లు తెలిపారు . ప్రతి ఒక్కరు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, సర్పంచ్ లు గుంటి లతా శ్రీ, రామిడి శ్రీనివాస్, ఎంపిటిసిలు. సంబ బుచ్చమ్మ, ఉయ్యాల శ్రీనివాస్ ,కాంగ్రెస్ నాయకులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, ఏనుగుల కనకయ్య,నాయకులు నాగుల వంశీ గుంటి శంకర్ సంబ లక్ష్మిరాజం , బోయిని ఎల్లేష్, నల్లమోహన్, నక్క శ్రీకాంత్, కన్నం రాజు, గుంటి జలంధర్, పోత్తూరు మహేందర్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సహించం

**కేసులు నమోదు.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం**

**సిబ్బందే బ్రాండ్ అంబాసిడర్లు: ఆర్టీసీ ఎండీ సజ్జనార్**



హైదరాబాద్, డిసెంబర్ 28: ఆర్టీసీకి వెన్నుదన్నుగా నిలిచి నిత్యం నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ.. లక్షల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న సిబ్బందిపై దాడులకు దిగితే సహించబోమని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులు, దూషణలకు పాల్పడేవారు ఎంతటి వారైనా కేసులు నమోదు చేసి, చట్టప్రకారం చర్యలు చేపడతామని చెప్పారు. ఇప్పటికే జరిగిన ఘటనలపై అధికారులు పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారని, బాధ్యులపై పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు.

మహాలక్ష్మి పథకం అమలులోనూ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, సంస్థకు సిబ్బందే బ్రాండ్ అంబాసిడర్లని చెప్పారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సహకరించాలని గురువారం ట్విట్టర్‌లో సజ్జనార్ కోరారు. కాగా, 'మహాలక్ష్మి' పథకం అదనపు బస్సుల ఏర్పాటుపై టీఎస్ఆర్టీసీ దృష్టిసారించింది. తక్కువ ఆదా యం వచ్చే ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్లే రూట్లలో బస్సు సర్వీసులను తగ్గించాలని ఆర్టీసీ భావిస్తున్నది.



## ప్రజలకు చేసిన వాగ్దానాలను వంద రోజుల్లో అమలు పరుస్తాం

**సమస్యలు తెలుసుకొని పరష్కారించడానికి ప్రజల ముంగిట్లో ప్రభుత్వ అధికారులు**

**మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు.**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరేం లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేసిన వాగ్దానాలను వంద రోజుల్లో అమలు పరచడం జరుగుతుందని, పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయణం, ఆరోగ్య శ్రీ పథకం క్రింద 10 లక్షల వరకు వైద్య చికిత్సలు అందించడం ఫైల్ పై సంతకం చేశామని తెలిపారు. వంద రోజుల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలను అమలు పరుస్తామని వివరించారు. ఇచ్చిన మాటలను అమలు పరుస్తూ, సూచనలు కూడా అందిస్తూ, ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చుడానికి సహకరించాలని కోరారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరస్కరించడానికి ప్రజల ముంగిట్లో ప్రభుత్వ అధికారులు రావడం జరుగుతున్నదని తెలిపారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన మేడిపల్లి సత్యము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి తో పాటు పలువురు పూల బొకే లు ఇచ్చి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మేడిపల్లి సత్యం పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత , ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ ,సర్పంచ్ చెన్నాడి రాజ్యలక్ష్మి ,ఉప సర్పంచ్ గాజర్ల రోహిణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, నాయకులు ప్రజలు ఉన్నారు.



## గ్యారంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి

**దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి**

**గ్రామ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించాలని కొత్తగూడెం శాశనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. చుంచుపల్లి మండలం, ఎన్ కే నగర్ బాదావత్ తండా గ్రామపంచాయతీలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఆరు రోజులపాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యను చేపట్టాలని, ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేవిదంగా తగిన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో జెడ్పి సీఈవో విద్యాలత, ఎమ్మార్వో కృష్ణ, ఎంపివో సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**కొత్తగూడెం శాసనసభలు కూనంనేని**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్28: అర్హులైన లబ్ధిదారులకు గ్యారంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు.ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం చుంచుపల్లి మండలం, ఎన్ కె నగర్, బదావత్ తండాలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులు ముందస్తుగా ప్రతి ఇంటికి పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించేందుకు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎనిమిది రోజుల పాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేవిదంగా తగిన ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో జెడ్పి సీఈవో విద్యాలత, ఎమ్మార్వో కృష్ణ, ఎంపివో సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మొదటి రోజు ప్రజా పరిపాలన కార్యక్రమం విజయవంతం

**జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్28: ప్రజాపాలన కార్యక్రమం మొదటిరోజు విజయవంతం కావడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. తొలి రోజంత ఉత్సాహంతో రానున్న ఏడు రోజులు పాటు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి ప్రభుత్వం ఎంతో. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజాపాలన అని ఆమె చెప్పారు. గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని మొత్తం 481 గ్రామపంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీలలో గురువారం ప్రారంభమైన ఈ ప్రజాపాలన కార్యక్రమంలో పజలు అధికసంఖ్యలో దరఖాస్తులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తొలి రోజు 83 గ్రామపంచాయతీలు, 23 మున్సిపాలిటీ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించామని, 52880 కుటుంబాల నుండి 25087 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు.



స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు బాధ్యతగా రసీదు అందజేయడంతో పాటు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి ఇంటికి ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. ప్రజలు దళారుల బారిన పడొద్దని ఆమె సూచించారు. దరఖాస్తులు నింపుటకు ప్రజల సహాయార్థం ప్రతి కౌంటర్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుతో పాటు ప్రభుత్వ యంత్రాంగం ద్వారా దరఖాస్తులు నింపుటకు సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని నమ్మొద్దని చెప్పారు. ఎవరైనా జిరాక్స్ అవసరం ఉంటే నామమాత్రపు అంటే ప్రస్తుతం ఉన్న ధర మాత్రమే తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదుతో పాటు సంబంధిత జిరాక్స్ కేంద్రం అనుమతులు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిరాక్స్ కేంద్రాలపై పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత తహసీల్దార్, ఎంపిడిఓ, ఆర్డిఓ కార్యాలయంలో పిర్యాదు చేయాలని చెప్పారు. 2వ రోజు న తేదీ 29వ తేదీన యధావిధిగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.